# 3

# యేసును గూర్చి మనం ఎలా తెలుసుకోగలం? (2)

యేసును గూర్చిన సమాచారం మత వ్యతిరేకులనుండి యూదులనుండి మనకు లభించింది చాలా తక్కువ, అయితే మనమెక్కువగా తెలుసుకోగలిగింది క్రొత్త నిబంధనలోని మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలనుండి. ఈ సువార్తల రచయితలు ప్రతి ఒక్కరు యేసును గూర్చిన చక్కని రూపచిత్రాన్ని అందిస్తున్నారు, అది ఆయనను గూర్చిన సమాచారం. ఆయన ఎవరో ఆయనేమి చేశాడో అన్న విషయం తెల్పుచున్నది, అంతేగాక ఆయన యొక్క ప్రాధాన్యత ఏంటో పలుపలువిధాలుగా వర్ణించుచున్నది. అందువల్ల ఆయనను గూర్చిన నాలుగు నిశ్చయమైన వివరణలు మనకందిస్తున్నాయి, దాంట్లో ఏ ఒక్కటి కూడ ఒకదానికొకటి వ్యతిరేకించుకోవడం లేదు. ఒకొక్కటి ప్రత్యేకంగా ఉన్నాయి.

### ఈ సువార్తలనుండి మనమేమి నేర్చుకొంటాం?

**మత్తయి**

మత్తయి సువార్త ముఖ్యంగా యూదులకొరకు వ్రాయబడింది. యేసు ఇశ్రాయేలీయులకు మెస్సీయ రాజుగా అందించబడినాడు, అతడు తన గ్రంథం ప్రారంభంలోనే నలువది రెండు తరముల వంశావళి వివరణతో ప్రారంభిస్తున్నాడు, యేసును, దావీదు సంతతినుండి వచ్చినవానిగా విశదీకరించాడు. ఔను చాలా ప్రాముఖ్యమైంది ఎందుచేతనంటే మెస్సీయ దావీదు "కుమారునిగా" ఆయన సంతతినుండి రావలసిందే కాబట్టి రచయితకూడ తరచుగా పాత నిబంధన మూల వాక్యాలను దీనికి సంబంధించినవిగా చూపిస్తు అవన్ని యేసులో "నెరవేరినవని" నిరూపిస్తున్నాడు. ఈ గ్రంథం యేసును ధర్మశాస్త్రాన్నిచ్చిన మరియు ఇశ్రాయేలీయుల బోధకుడైన "క్రొత్త మోషే"ను చూపుతున్నది.

మత్తయి సువార్త ఐదు ముఖ్యమైన ప్రసంగాలుగా రచించబడింది (5-7; 10; 13; 18; 24-25 అధ్యాయాలు), అంటే వివరణ్మాక విభాగాలుగా విభజింపబడింది. ఈ ప్రసంగాలన్ని కూడ యేసు చేసిన బోధలతో నిండుకొనివున్నాయి, అందువల్ల పండితులు పాత నిబంధన ప్రారంభ గ్రంథాలైన "మోషే యొక్క ఐదు గ్రంథాలతో" పోల్చుచున్నారు (పంచమ గ్రంథాలు: ఆదికాండము, నిర్గమకాండము, లేవియకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము), మోషే ఎలాగైతే సీనాయి కొండమీదకు దేవునినుండి ధర్మశాస్త్రం పొందడానికి వెళ్ళినాడో యేసు కూడ కొండమీద ప్రసంగం చేయడానికి కొండెక్కినాడు (5-7 అధ్యాయాలు), దీంట్లో మోషే[1] ధర్మశాస్త్రంలోని విషయాలతో సరిపోవు అనేకములున్నాయి. మత్తయి కాలంనాటి యూదా చదువరులు అతనేమి వ్రాశాడని దాన్ని చక్కగా సమర్థించారు.

### మార్కు

మార్కు వ్రాస్తున్న విషయాలు ముఖ్యంగా అన్యులకు (యూదులుకాని వారికి) చెందినవిగా తెలుసుకోగలం. మత్తయి విధానం గాక యితని విధానం వేరేవిధంగావున్నది ఎలా అంటే యూదులకు సంబంధించిన పదజాలం వాడినప్పుడు గాని, యూదుల ఆచార వ్యవహారాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించినప్పుడు వాటినిగురించి పూర్తిగా నిర్వచించి వివరణయిచ్చిన తర్వాతనే ముందుకు సాగేవాడు. ఎందుచేతనంటే తాను వివరిస్తే తప్ప పాఠకులకు తాను చెప్పేదేమిటో అర్థం కాదని అతని భావం (ఉదాహరణకు మార్కు 7:1–4, 11). ముఖ్యంగా రోమీయులు శక్తి సామర్థ్యాలను గమనించి వాటిపట్ల గురిపెట్టుకొనియుండే స్వభావం గలవారు, అందువల్ల వారు అభిరుచులను బట్టి మార్కు యేసును మహాత్కార్యాలు చేయశక్తి సామర్థ్యాలుగల దేవుని కుమారునిగా వారికి కనబర్చుచున్నాడు. అతడు తన సువార్త మొదటి వచనంలోనే ఆయనను “దేవుని కుమారుడని” సంభోదిస్తున్నాడు. తన వివరణ చివరి భాగంలో, యేసును సిలువ వేసిన రోమీయుల శతాధిపతి ఆయనను గూర్చి ఏమన్నాడో వ్రాస్తున్నాడు, “నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే” అని చెప్పెను (మార్కు 15:39). ఈ సువార్త మధ్య భాగమంతటిలో ఈ విషయాన్ని స్పష్టంచేసే విషయాలే ఉద్దేశ పూర్వకముగా పూర్తిగా నింపబడియున్నాయి.

మత్తయి తన సువార్తలో యేసు యొక్క ప్రాముఖ్యమైన బోధలను నివేదించాడు, మార్కు విధానం చూచినట్టయితే, యేసు యొక్క క్రమములను వర్ణించుచున్నాడు, పదిహేడు అద్భుతాలను, నాలుగు ఉపమానాలను తన సువార్తలో సంక్షిప్తపరచియున్నాడు. యేసు దురాత్మలను పారద్రోలడం గురించిన అనేక సందర్భాలు మార్కు నివేదించుచున్నాడు, మొట్టమొదటి అద్భుతం యిదే వర్గానికి చెందినది, నమోదు చేశాడు (మార్కు 1:23–26). మార్కు సూచక క్రియలను గురించి ప్రస్తావించినప్పుడు *euthus* అనే ఆ మాటకు (గ్రీకు పదంనుండి) “వెంటనే” అని “తరుచుగా” అని తర్జుమా చేయబడింది; కాని కొన్ని సందర్భాల్లో ఆ మాటలను “వెనువెంటనే” (లేక “straightway”; KJV) అని తర్జుమాచేయ బడింది. ఏదైతేనేం ఇక్కడ కూడ వాడబడిన సరైన గ్రీకు పదం, యేసు చేసిన మహాత్కార్యాలను గూర్చి మార్కు ఎంత నొక్కి వక్కాణించాలనుకున్నాడో దానికి సరిగ్గా సరిపోతుంది.

### లూకా

లూకా సువార్త ఒక అన్యుని ద్వారా వ్రాయబడిన ఒకే ఒక సువార్త. క్రొత్త నిబంధనలో ఏదైన ఒక పుస్తకం రచించిన అన్యుడెవరైన ఉన్నారా అంటే అది యూదేతరుడైన లూకా మాత్రమే. అతడు యేసును ఒక “శుభవార్తగా” (అనగా “సువార్తగా”) చూపించడానికి దాన్ని రచించాడు. ఈ శుభవార్త సమస్త మానవకోటికి వారు యూదులైనా, అన్యులైనా, ప్రాముఖ్యంగా సమాజంలో ఏమూలన జీవించేవారికైనా సరే అది చెందిందే. ఈ పనిచేయడానికి లూకా, యేసును స్వస్థతపర్చువానిగా గాని రక్షణ ప్రసాదించువానినిగాను అభవర్ణించాడు, అది యూదా సమాజంలో ఎంత తక్కువ స్థాయిలోవున్నవారికైనాసరే వర్తిస్తుంది: బీదవారు, కుష్ఠ వ్యాధిగలవారు, పన్ను వసూలు చేసేవారు, స్త్రీలూ, సమరయులైనా సరే, అంటే యూదా సమకాలీన సమాజంలో నీచమైనవారు అనబడినవారికి సైతం. లూకాలోవున్న ప్రత్యేకత ఏమంటే, అతడు యేసును చరిత్ర పుటల్లోకి ఎక్కించడానికి కృషిచేయడమే (యేసు

యొక్క జీవితంలో ఈ విభాగాన్ని యితరులు అందించడానికి అంతగా పట్టించుకోలేదు). ఉదాహరణకు, లూకా తన గ్రంథ నాంది ప్రస్తావనలో (లూకా 1:1-4) తాను పనిగట్టుకొని చేయవలసిన హోం వర్క్ అంతా ముందే చేసినట్లు కనిపిస్తుంది. అంటే, యేసును గూర్చి యితరులు వ్రాసిన ప్రతులను చదవడం, మరియు ఆయన జీవితాన్ని కళ్ళారా చూచిన ప్రత్యక్ష సాక్షులను సంప్రదించి వ్రాశాడు (తనకై తాను స్వంతగా వ్రాశాను అన్న నిందలేకుండ ఈ పని చేశాడు) లూకా 3:1, 2 విభాగం ఒక చారిత్రాత్మకమైన వివరణ దేని గురించంటే బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క బహిరంగ పరిచర్య గురించి (అంటే యేసు గురించి కూడ దాంట్లో సంక్షిప్తమైయుందని). ప్రాచీన ఒడంబడికను బట్టి చూస్తే, యేసు కార్యములను గూర్చి ఆ కాలాన్ని గూర్చిన సరైన తేదీ అని చెప్పవచ్చు. ఒక రోమా చక్రవర్తిని పేరుతో సహా సువార్తలో పేర్కొన్నది, రచయితయైన లూకా ఒక్కడే. యింకా యితర సువార్తలు వదిలి పెట్టిన కొన్ని భాగాలు కూడ అతడు వ్రాశాడు. యేసు యొక్క జీవితంలో "ఆయన ప్రయాణాల వివరణ" (9-19 అధ్యాయాలు) వరకు, అనగా యేసు గలిలయను విడిచి తాను సిలువవేయబడు నిమిత్తమై యెరూషలేము వచ్చి చిట్ట చివరిగా వెళ్ళడం గురించిన వివరణవున్న అంశం. ఈ విభాగం లూకా యొక్క రచనా లక్షణాలను మరియు యేసు యొక్క విధానాన్ని చూపెడుతుంది. యేసు తన బోధలను తన కార్యాల్లోను సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినారితోను ఏ స్థాయి లేని బీదలపట్లను ఆయన దృష్టి నిలిపియున్నాడని లూకాగారు వివరించారు.

మత్తయి, మార్కు మరియు లూకా సువార్తలు కలిపి "సారసంగ్రహ సువార్తలు" అన్న ఒకే ఒక నామకరణము కలిగియున్నవి. యేసు చరిత్ర కథను చెప్పుటలో అవి ఒకే ప్రాథమిక సంక్షిప్తమైన వర్ణనను ఉపయోగించాయి గనుక అవి అలా పిలువబడ్డాయి. "సినాప్టిక్" అనే పదము రెండు గ్రీకు పదాల కలయికవలన ఏర్పడింది. "ఒకేలాగు చూచుట" అని దాని అర్థం.

**యోహాను**

యోహాను సువార్త యేసును దైవికమైన దేవుని "వాక్కు" (*Logos*) అని ఋజువుచేయడానికి వ్రాయబడింది (యోహాను 1:1). అనగా దేవుడు తన చిత్తాన్ని, తన నిజస్వభావాన్ని ఈ వాక్కు ద్వారా బయలుపరచినట్లు అని అర్థము. దీంట్లో ఒక ప్రత్యేకత ఏమంటే ఈ సారసంగ్రహ సువార్తలని పిలువబడుచున్న వాటిలో యేసు చేసిన కార్యాల గురించి వివరించబడినట్లు దీనిలో వివరించబడలేదు (ఉదాహరణకు, యేసు దురాత్మలను పారద్రోలడంలాంటి కార్యాల గురించి దీనిలో లేదు); కాని ఈ సువార్తలో అసలు యేసు ఎవరు అన్నది ఎక్కువగా వివరించ బడింది, ప్రత్యేకంగా యేసు యొక్క ప్రసంగాలు వాటి వివరణలను ఉదాహరించడం ద్వారా వివరించబడింది. ఈ సారసంగ్రహ సువార్తలకు విభిన్నంగా యోహానుతో కాలాను క్రమణ కంటే అంశాలవారీగా వివరణలు యివ్వబడ్డాయి. కాబట్టి అతని రచన మత్తయి, మార్కు, లూకా సువార్తల్లోని విషయాలకు ఎలాంటి పొందిక కనిపించదు. అందువల్ల మత్తయి, మార్కు, లూకా సువార్తల్లో పొందుపరచియున్న విషయాలతో సరిపోల్చుకొనుట కష్టం. యోహాను తన లక్ష్యాన్ని, ఉద్దేశాన్ని ఎంతో స్పష్టంగా తన మనసులో నిలుపుకొనియున్నాడు. అతడు తన గ్రంథాన్ని చదివేవారు క్రీస్తునందు విశ్వసించాలని వారిని నడిపిస్తున్నాడు. అంతేగాక ఈ సువార్తలోని సారాంశం చదువరులను ఒక్కొక్కరిని వ్రేలుపెట్టి చూపుతూ "నీవు" "నీవు"

అంటూ ఉద్దేశపూర్వకముగా సంబోధించునట్లున్నది:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30, 31).

ఈ యోహాను సువార్త యొక్క మరొక ప్రత్యేకత ఏమనగా, యేసు యొక్క వ్యక్తిత్వాన్ని అందరికి సవిస్తరంగా వివరించడమే. యితర సారసంగ్రహ సువార్తలు యేసు మెస్సీయ అన్న సత్యాన్ని వాస్తవాన్ని అందరికి బహిరంగపర్చకుండా కొంత మరుగుపర్చినవి. కాని యోహాను సువార్త మాత్రం. యేసు తాను మెస్సీయా అని చెప్పుకున్నట్లు సూటిగా వ్రాయబడింది. ఎందుచేతనంటే, యేసు చేసిన అనేక కార్యములు యెరూషలేము, దాని పరిసర ప్రాంతాల్లోనే జరిగాయి కాబట్టి, యేసు యూదా నాయకులతో వివాదాల్లోకి దిగింది ఈ ప్రాంతంలోనే. యిక యితర మూడు సువార్తల్లో చూస్తే ఆయన పనులన్ని గలిలయ ప్రాంతంల్లోనే జరిగాయి. అందువల్ల ఆయన తాను "మెస్సీయానని చెప్పుకున్నట్లయితే గొప్ప అలజడి" జరుగుతుందని, ఆయన మెస్సీయ అన్న సత్యాన్ని కొందరు నిరాకరిస్తున్నందువల్ల కూడ ఈ ప్రస్తాపన తీసికొని రాబడలేదు.

ఈ నాలుగు సువార్తలు "యేసు యొక్క జీవితాన్ని" పూర్తిగా అందించాలన్న ఉద్దేశం లేనట్లు వ్యక్తపర్చుచున్నాయి. అందుకేనేమో ఈ రచయితలంతా యేసు జీవితాన్ని గురించి ఏమియు ప్రస్తావించలేదు. ఆధునిక విధానంలో ఎవరైనా ఒక ప్రముఖ వ్యక్తి జీవితాన్ని గురించి వ్రాసినప్పుడు, మనం గమనించేదేమంటే, అతని బాల్యం, విధ్య, మొదలైనవాటిని గురించి ఉంటాయి, దీనికి విభిన్నంగా సువార్తల్లో యేసు యొక్క చివరి మూడు సంవత్సరాల జీవితం గురించి మాత్రమే యివ్వ బడింది. యింకా ప్రాముఖ్యంగా ఆయన జీవితంలో చివరివారం గురించి ఆయన మరణ పునరుత్థానం గూర్చి వివరించడానికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వబడింది. యేసు జీవితంలోని చివరి వారాన్ని ఈ సువార్తలన్నీ ఎంతో వివరణాత్మకంగా ఎంతో "సుధీర్ఘమైన పరిచయాన్ని" శ్రమలను గురించి మనకు యిస్తూ యేసు జీవితంలో ఈ వారంలో జరిగిన ప్రాముఖ్య అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణగా, ఈ సంఘటనలన్నీ మత్తయి సవార్తలోవున్న ఇరువది ఎనిమిది అధ్యాయాల్లోని చివరి ఎనిమిది అధ్యాయాల్లోను, మార్కు సువార్తలోని పదహారు అధ్యాయాల్లోని చివరి ఆరు అధ్యాయాల్లోను, లూకా సువార్త యిరువది నాలుగు ఆధ్యాయాల్లోని చివరి ఐదున్నర ($5^1/_2$) అధ్యాయాల్లోను మరియు యోహాను సువార్తలోని చివరి సగభాగంలోను (12-21 అధ్యాయాలు) వివరించబడినవి. యేసు జీవితంలోని ప్రాముఖ్యమైన భాగాలు పట్ల ఈ రచయితలు ఎంత ఆసక్తి కలిగియున్నారో ఋజువగుచున్నది. ఈ ఒక్క సువార్త లూకా మాత్రమే, యేసు యొక్క బాల్యాన్ని కొద్దిగానే వివరిస్తున్నాడు. అదేమనగా, యేసు పన్నెండు సంవత్సరాల ప్రాయంలో జరిగిన కథ (లూకా 2:41-52) అలాకానట్టయితే, యేసు జీవితం (రెండు సంవత్సరాలనుండి ముప్పది సంవత్సరాల వయస్సు వరకు) మనకు తెలిసియుండేది కాదు, ఒక నిశబ్ద గీతంగా మిగిలిపోయివుండేది.

ఈ సువార్తలు కూడ కొన్నికొన్ని జవాబులు చెప్పని ప్రశ్నలను మనకు వదిలిపెడుతున్నాయి.

అంటే మనలో తెలుసుకోవాలి అనే యిచ్చను తృప్తి పరచాలన్న ఉద్దేశం వారిది కాదు. యేసును గూర్చి ఎంతో గొప్ప సత్యాలను అందించాలన్నదే వారి ఉద్దేశం: ఆయనెవరు, ఆయనేం చేశాడు, ఆయన జీవితమేంటి, మరణం, ఆయన పునరుత్థానం ద్వారా ఆయనేం సాధించాడో అనే విషయాలు మొదలగునవి. ఈ సువార్తలు లేనట్టయితే యేసును గూర్చి మనం తెలుసుకునేది ఏమియులేదు.

## ఈ మూలాధారాలను మనం నమ్మవచ్చా?

ఈ విషయాలను నమ్మవలెనా? నమ్మకూడదా? అన్న ప్రశ్న సువార్తల రచయితల మీద ఆధారపడియున్నది. (అంటే మత వ్యతిరేక చరిత్రకారులైన సుటోనియస్ మరియు టాసిటస్‌ల కంటె ఎక్కువ) ఎందుచేతనంటే, కేవలం క్రైస్తవ సాహిత్యాన్ని గురించి మనం స్పష్టంగా మాట్లాడుచున్నాం కాబట్టి మరి ఈ సువార్తలు అంత నమ్మదగినవా? అవి యేసును గూర్చి చెప్పినవి చారిత్రాత్మక సమాచారాన్ని ఉన్నది ఉన్నట్లుగా అవి నమ్మశక్యంగా ఉన్నావా లేక ఏదో వ్రాయబడినవే కాని చారిత్రాత్మక ప్రత్యేకత ఏమి లేవు కదా? ఎన్నెన్నో పెద్ద పెద్ద అలవికాని ప్రశ్నలకు సైతం ప్రముఖులైన చరిత్రకారులు జవాబులు చెప్పినారు.[2] వాటినుండి కొన్ని ముఖ్యమైన ఆలోచనలు ఈ చర్చలో తప్పక ప్రస్తావించవలసియున్నది.

ఈ సువార్తల యొక్క విశ్వసనీయతను గురించి ఎంతోమంది ప్రజలెందుకు ప్రశ్నిస్తారు? ఈ సందర్భంలో అనేక కారణాలు చూపించవచ్చు, కాని యిక కొన్ని ముఖ్యమైనవాటిని గమనిద్దాం.

*ఈ సువార్తలన్ని క్రైస్తవులే వ్రాశారు గదా అంటూ కొందరు వాటిని అంతగా పట్టించుకోరు.* ఈ రచయితలు యేసును గూర్చి వ్రాసేటప్పుడు బాహ్యాపరమైన ఆధారాలపై వారు ఆధారపడలేదు అని వారు వాదించారు. అది వినడానికి మనకు *సభబుగానే* ఉంటుంది, కాని దాన్ని కొంత లోతుకు వెళ్ళి ధ్యానిద్దాం. మత్తయి, మార్కు, లూకా, యోహానులు ఏదో కల్పిత కథను లేక అబద్ధాలను అనుమానస్తులుకాని చదువరులను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పడం సాధ్యమే. మనము ఏదైనాసరే నమ్మడానికి హేతువుగలదేనా, నమ్మవలెనని ఏదో సాధ్యమైనదాన్ని నమ్మకూడదని గుర్తుంచుకోవాలి. అంటే ఈ సువార్తలన్ని మనలను మోసం చేయాలన్న ప్రయత్నంలో వ్రాయబడినవనడానికి వీల్లేకుండవుంది.

ఒకవేళ ఈ సువార్తల రచయితలంతా వారే వ్రాసినారో, అది వారు స్వంతగా కనిపెట్టింది అన్నట్లయితే వారివారి అభిప్రాయాలు అన్ని సమకూడి ఈ విధంగా కనిపిస్తున్నాయి: (1) కన్యక గర్భం ధరించడం గురించిన కథను గమనించు (అది మత్తయి 1లో మరియు లూకా 1లో కనిపిస్తుంది). యిక్కడ అన్యుల యొక్క పురాణాలకు దీనికి వ్యత్యాసం కనబడుచున్నప్పటికి అనగా వారి పురాణాల్లో దేవుళ్ళు మానవ స్త్రీతో కలసి జీవించడం, ఇది కొద్ది గొప్ప అదే విధానంగావున్నది. ఇలాంటి అద్భుతమైన విషయం, గర్భం ధరించడం, కనడం అనేది ఎంతోమందికి అభ్యంతర కారణంగావున్నది. మత్తయి, లూకాలు యీ పై విషయం తప్పని తెలిసియుండి కూడ ఎందుకీ విషయాలన్ని తమ రచనల్లో చేర్చినారు? (2) యేసు బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా బాప్తిస్మం తీసుకోవడం అన్న సంగతేంటి? ఈ యోహాను యొక్క బాప్తిస్మ విధానమేమంటే, “పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము” (మార్కు 1:4). అయినప్పటికి యేసు అతని ద్వారా బాప్తిస్మము తీసుకోవలెనని పట్టుబట్టి తీసుకున్నాడు

(మత్తయి 3:14, 15) వాస్తవానికి క్రొత్త నిబంధన యేసు పాపంలేనివాడని ఖచ్చితంగా చెబుతుంది. (చూడు, ఉదాహరణకు, 2 కొరింథీయులకు 5:21; హెబ్రీయులకు 4:15; 1 పేతురు 2:22.) అయినా యేసు బాప్తిస్మము తీసుకున్నాడు, మరి ఈ రోజున వేదాంత పండితుల్లో ఒక పెద్ద చర్చనీయాంశమైన ఈ విషయం, ఈ ప్రశ్నలకు జవాబు దొరకక వారు తర్జన భర్జన చేసుకుంటున్నది అందరికి తెలిసిన విషయమే, అలాంటప్పుడు ఈ రచయితలు కావాలని ఈ విషయములను వారి రచనల్లో చేర్చడమెందుకు? (3) అంతేకాదు, యేసు శిష్యులలో కొందరు అసలు ఈ యేసు అనే సంగతిని నమ్మలేదు మరియు ఈ విషయంలో వారిలో వారికి జగడాలు, విమర్శించుకోవడాలు జరిగాయి, ఇంత తెలిసినా ఈ రచయితలు ఆ విషయాలు కూడ వారి రచనల్లో ఎందుకు చేర్చినారు? యిలాంటి యిబ్బంది, అనుమానాలు కలిగించే వివరాలను రచయితలు పనిగట్టుకొని నమ్మకంగా ప్రచురించగలిగారంటే అసలు సత్యాలన్ని తరువాతైనా వారి రచనల్లో తప్పక తెలుపుతారు అన్న భావం మనకు కలగడం లేదా?

ఈ నాలుగు సువార్తలు కూడ క్రైస్తవులైన వారిచే రచించబడ్డాయి కాబట్టి అవి సత్యాన్ని చెప్పడం లేదని కొందరు ఊహించడమెందుకు? అదంత అర్థవంతమైన ఊహ కాదని చెప్పాలి. అంటే నీవు ఒకే చారిత్రాత్మక సంఘటన గురించిన సత్యాల వాస్తవాన్ని గురించి గనుక తెలుసుకోవాలనుకుంటే, చరిత్ర అనేదాన్ని గురించిన ఆసక్తి అవగాహన లేని వ్యక్తిని అడిగినట్లు ఉంటుంది గదా! నీవు గనుక ఓమాహా బీచ్ డి–డే గురించి తెలుసుకోవాలన్నా లేదా ప్రపంచ వాణిజ్య కేంద్రం సెప్టెంబర్ 11, 2001 తెలుసుకోవాలనుకున్నప్పుడు, ఎవరో ఒకరి దగ్గరకు వెళ్ళి, అంటే ఆ స్థలంలో *లేనివారి* దగ్గరకు వెళ్ళి అడిగితే ఆ వాస్తవాలను చెప్పగలరా? కళ్ళారా చూచిన వ్యక్తిని మనం అడిగిన దానికి లేదా కళ్ళారా చూచిన వ్యక్తులను అడిగినవాణ్ణి మనమెళ్ళి అడగడంలో తేడా లేదా? అదే మనం సువార్తల్లో కలిగియున్నది.

*ఈ సువార్తలు ఖచ్చితమైనవన్న నిరూపణను గూర్చిన ప్రశ్నలను గూర్చి చర్చించాలంటే యేసు జీవించిన కాలానికి ఈ రచనలకు మధ్య గడిచిన కాలాన్ని కూడ పరిగణించాలి, చూడాలి.* అనేకులైన పండితుల అభిప్రాయమేమంటే ఈ సువార్తలు యేసు జీవించిన తర్వాత నలభైనుండి డెబ్భై సంవత్సరాల తర్వాత వ్రాయబడినవని (క్రీ.శ. 70–100) కొందరు పండితులు ముప్పది సంవత్సరాల తర్వాతనే వ్రాయబడినవని వాదిస్తారు. కొందరు అనుమానస్తులు ఎలాంటి అభిప్రాయం వ్యక్తపరుస్తారంటే, ఈ మధ్య సంబంధించిన కాలక్రమంలో ఎన్నెన్నో "మార్పులు చేర్చుట" జరిగివుండచ్చు. యేసు ఒక చారిత్రాత్మక వాస్తవమైన వ్యక్తిగా నిరూపించడం కంటె ఆయననేదో ఒక పురాణ పురుషునిగా చిత్రించడం జరిగిందా అని.[3]

పురాతనపు ప్రతులకు యివ్వబడినట్టువంటి ప్రమాణము ఈ సువార్తలకు యివ్వబడింది. జూలియస్ సీజర్లాంటి ప్రముఖుల గురించిన రచనలు, కథలు, వారు జీవించిన కాలానికి ఆ ప్రతులు వ్రాయబడిన కాలానికి మధ్య చాలా కాలవ్యవధి ఉంది. అయినప్పటికి ఆ విషయపై ఎవరూ ప్రశ్నించినట్లు లేరు, మరి సువార్తల విషయంలో కూడ అంతే జరిగింది. పౌలు తన ఉత్తరాలను క్రీ.శ. మొదటి శతాబ్దంలోని 40 తరువాత కాలంలో వ్రాయడం, దీనికితోడు మనకు మరొక మూలాధారం ఉన్నది. అది సువార్తలు వ్రాయబడిన సమయానికి సమీపంలో ఉంది – అవి అపొస్తలుడైన పౌలు పత్రికలు, అవి సువార్తలలో తెలియజేసిన వివరాలను దృఢపరుస్తున్నాయి. పౌలు మొదటి శతాబ్దం 40 సంవత్సరములో[4] ఈ ఉత్తరాలు

వ్రాయడం ప్రారంభించాడు, కాబట్టి పౌలు ఉత్తరాలు, సువార్త రచనకు 20 సంవత్సరాలకు ముందే ప్రారంభమైందని తెలుస్తుంది. యేసు యొక్క దైవత్వాన్ని ఆయన మరణ పునరుత్థానాన్ని ప్రజలు పూర్తిగా విశ్వసించినారన్న సత్యాన్ని దృఢపరచాడు. ఈ కథను ఎంతో శృంగారవంతంగా రూపొందించినట్టయితే అది నలభై సంవత్సరాల లోపలే జరిగింది. దాన్ని బట్టి చూస్తే, యేసును చూచి, ఆయన మాటలు విన్నవాళ్ళు సైతం యింకా బ్రతికేవున్నారని స్పష్టమవుతుంది. ఒకవేళ పౌలు, మత్తయి, మార్కు, లూకా, యోహానులు చెప్పిందే గనుక తప్పయివుంటే సత్యాన్ని కళ్ళార చూచినవారిని ఒప్పించటానికి వీరెంతో యాతనపడేవారో మనం ఊహించలేం![5]

*ఈ సందర్భంలో కొంతమంది ఈ సువార్తల యొక్క విశ్వాసనీయతను ప్రశ్నిస్తూ యిలా అంటారు, "సువార్తల్లో వ్రాసి పెట్టిన వివరాల్లో ఒకదానికొకటి విభేధాలు లేవా?" అని.* ఈ "విబేధాలు" అనేవేంటి అనే దానినుండే జవాబు లభిస్తుంది. ముందుగా గమనించినట్టయితే రెండు సువార్తల వివరాల మధ్య యేసు మాట్లాడిన మాటల్లో తేడాలు తరచుగా కనబడతాయి, అంటే ఈ గ్రంథకర్తలు అంతా కూడబలుక్కొని మాటకు మాట, పొల్లుకు పొల్లు మూర్ఖంగా ఒకేరకమైన వివరణ తయారుచేయలేదు అని తెలుస్తుంది. (ఒకవేళ వారంతా ప్రతి వివరణ లో కూడబలుక్కొని పనిచేసివుంటే యిక అనుమానానికి తావేది చెప్పండి?)

ఈ సువార్తల్లో తలెత్తిన చారిత్రాత్మకమైన ప్రశ్నలు అంత సులువుగా వివరించబడలేదు. ఉదాహరణకు లూకా 2:2, యేసు బేత్లెహేములో జన్మించాడు అని చెబుతుంది (అంటే ఆయన తలిదండ్రుల యొక్క స్వగ్రామమైన నజరేతులో కాదు) ఎందుచేతనంటే సిరియా గవర్నరైన కురేనియస్ దినాల్లో జరిగిన జనాభా సంఖ్య కారణంగా. ఎలావున్నా జోసీఫస్ రచించిన ప్రకారం కురేనియస్ అనేవాడు తర్వాత కాలంలో గవర్నర్‌గా ఉన్నాడు (క్రీ.శ. 6-9) అప్పుడు ఈ జనాభా లెఖ్కలు జరగాలని ఆదేశించారు.[6] ఎంతో జాగ్రత్తగల్గిన ఒక చరిత్రకారునిగా లూకా ఈ పొరపాటు చేయడం చాలా ఆశ్చర్యంగా ఉంది, అందువల్ల కొందరేమంటారంటే, కురేనియస్ అనేవాడు అంతకు ముందు కాలంలోనే సిరియాకు గవర్నర్‌గా పనిచేశాడు అని, కాని దానికి తగిన రుజువు మాత్రం అసంపూర్తిగా మిగిలింది. యిలాంటి "విబేధాలు" (యిలాంటివాటికి సంపూర్ణ వివరణ యున్నట్లు కనబడుచున్నదో అది చారిత్రాత్మక సమాచారానికి మించియుంటున్నాయి) సువార్త సందేశానికి ఏవిధంగా కూడ హాని చేయదు, మరి యేసు ఎవరో అని గాని ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు ఏమి చేశాడో అన్న సత్యాన్ని మాత్రం వమ్ముచేయదు. యిలా సువార్తకు అడ్డు తగిలి ప్రశ్నలు వేస్తూ సువార్త యొక్క విశ్వాస్యత మీద దెబ్బతీయాలనుకొన్నవారికి తగిన హేతువులులేక విరమించుకొంటున్నారు.

*ఈ సువార్తల యొక్క విశ్వసనీయతను గూర్చిన ఆక్షేపణలన్ని ఏదో ఊహతో చెప్పినవి అని భావించాలి, ఎందుచేతనంటే, సూక్ష్మంగా పరిశీలించినట్టయితే, ఆ ఆక్షేపణలు సరికానివి, అవాస్తవమైనవి అని తేలుతుంది.* ఆది సంఘ క్రైస్తవులు యేసు యొక్క జీవిత కథ మరియు ఆయన జీవన విధానం ఒక కట్టు కథ అని బాగా ఎరిగినవారే, అయితే వాళ్ళు దానిని అంగీకరించడమేగాక ఆ సత్యాన్ని యితరులకు చెప్పి వారిని ఒప్పించడానికి కూడ ప్రయత్నించారు అనేది ఆ ఊహ. దానికి మరొక అపోహయేమనగా, అపొస్తలులు, సంఘ నాయకులు ప్రజలను అమాయకులను చేసి మోసగించారనునది. అలాంటప్పుడు

వారు పిరికివారని, అపనమ్మకస్థులని వారిని గురించి ప్రజలెందుకు ఊహించుకున్నారు? అంటే వారి గురించి మనం ఏమని అనుకుంటున్నామో దానికి సరిపోవడంలేదు? యిక్కడ ప్లినీ అనే రచయిత ఈ అపొస్తలుల యొక్క నీతినిజాయితీని వివరిస్తూ యోహాను తప్ప మిగతా అపొస్తలులు, యేసు దేవుని కుమారుడని, ఆయన సిలువ వేయబడి మరణించాడని, మరణంనుండి తిరిగి లేచినాడని ప్రకటించినందుకు శిక్షించబడినారు అని వ్రాస్తున్నాడు. అనుమానస్థులకైతే వారు అంతా అబద్ధాన్నే బోధిస్తున్నారని వారనుకొనుచున్నారు. *అది* ఎంతవరకు వాస్తవం?

ఈ అనుమానపు వ్యక్తులు ఈ సువార్తల పట్ల వారి అనుమానాన్ని వ్యక్తం చేయడానికిగల ఒక కారణం ఉందని మనం ఒప్పుకోవాలి: కొందరికి ఏదైనా అద్భుతంగా జరిగించినా, అస్వాభావికమైన రీతిగా జరిగినా దాన్ని నమ్మడానికి పక్షపాతం చూపిస్తుంటారు. వారి పూర్తి నమ్మకమేమంటే అలాంటిది జరగనే జరగదు అనే నిశ్చయత కల్గివున్నారు. అందువల్ల యేసు దేవుని కుమారుడని, ఆయన అద్భుతాలు చేశాడని వినగానే దానికి వారు ససేమిరా అంగీకరించరు, జరగదు అంటారు. యిక దానికి బదులుగా వివరణలుగలవా, ఋజువులుగలవా అని ప్రశ్నిస్తారు. వారు ముందునుండే దీన్ని నమ్మేవారు కాదు సుమా.

## క్రొత్త నిబంధనలోని మిగతా భాగాలనుండి మనం ఏం నేర్చుకోగలం?

క్రొత్త నిబంధనలోని నాలుగు సువార్తలు యేసును గూర్చిన సమాచారాన్ని తెలుసుకోడానికి ముఖ్యమైన ఆధారాలుగా ఉన్నాయి. ఏదియేమైనా, క్రొత్త నిబంధనలోని మిగతా భాగాలు కూడ యేసును గూర్చిన సమాచారాన్ని యిస్తున్నాయన్న సంగతిని మనం విస్మరించ కూడదు.

ప్రత్యేకించి పౌలు యొక్క పత్రికలు ప్రాముఖ్యమైనవి. క్రొత్త నిబంధనలో పౌలు వ్రాసిన పదమూడు పత్రికలు మనకున్నాయి. ఈ పత్రికల రచనా కాలం యించుమించు క్రీ.శ. 49 నుండి 65 వరకు. పైన పేర్కొన్న రీతిగా ఈ సువార్తల రచనా కాలం (సామాన్యంగా క్రీ.శ. 50–100 మధ్య కాలంలో) ఆధారం చేసుకోబడినవి అంటే, పౌలు యొక్క పత్రికలు సువార్తల రచనలకంటే ముందుగానే వ్రాయబడినవని తెలుస్తుంది. క్రొత్త నిబంధన రచనలు తర్కశాస్త్రాన్ని అనుసరించి – కాలక్రమములో కాక – అమర్చబడియున్నవి. సువార్తలు క్రొత్త నిబంధనలోని రచనలో తొలిగా వ్రాయబడియున్నందున వాటిని మొదట్లో అమర్చలేదు కాని అందుల్లో పేర్కొన్న కథ మిగతా క్రొత్త నిబంధన ప్రతులలో కనిపిస్తున్నందున సువార్తలు క్రొత్త నిబంధన మొదటి భాగములో చేర్చబడ్డాయి.

పౌలు పత్రికలు బోధిస్తుండడం చేత మరియు అవి "సమస్య పరిస్కార" ప్రతులుగా ఉండటంవలన పౌలు యేసును గూర్చి ఎక్కువగా చెప్పలేదు. యేసు యొక్క కథను గూర్చి తన పత్రిక చదువర్లు ముందుగానే ఎరిగియున్నారని పౌలు భావించాడు. అయితే, క్రైస్తవులు ముఖ్యముగా ఇరవైనుండి ముప్పై సంవత్సరాల యేసు జీవితమును గూర్చి సామాన్యంగా ఏమి యెరిగియున్నారో మరియు వారు ఏమి విశ్వసించారో దానిని అతని రచనలు తెలుపుతున్నాయి.

పౌలు పత్రికల్లో యేసు జీవితానికి సంబంధించిన సంఘటనలు ప్రస్తావించలేదు, లేదా ఆయన బోధనలనుండి ఆయన ప్రత్యక్షంగా మాట్లాడిన మాటలను యధావిధంగా పేర్కొనలేదు, అంత మాత్రాన పౌలుగారు ఈ విషయంలో ఏమి తెలియనివానిగా గాని మౌనముగా కాని లేనే

లేదు. ఉదాహరణకు, యేసు అబ్రాహాము సంతతినుండి వచ్చాడు అని అన్నాడు (గలతీయులకు 3:16) – యేసు దావీదు "కుమారుడు" (అంటే, ఆయన వంశావలినుండి వచ్చినవాడు) (రోమీయులకు 1:3), "ఒక స్త్రీకి జన్మించినవాడు." యేసు యూదా ధర్మశాస్త్రానికి కట్టుబడి జీవించినవాడని (గలతీయులకు 4:4) పౌలు అంటున్నాడు. ఆయన అన్ని రకాల ప్రజలను తనవద్దకు ఆహ్వానించినాడని (రోమీయులకు 15:5–7), ఎంతో దీనుడై తగ్గింపు జీవితం జీవించాడని, సేవ చేశాడని సూచించాడు (ఫిలిప్పీయులకు 2:7, 8). యేసుకు యాకోబు అనే సహోదరుడు యింకా యితర సహోదరిలున్నారని కూడ పౌలు వ్రాశాడు (గలతీయులకు 1:19; 1 కొరింథీయులకు 9:5). యేసు ఎలా దూషించబడినాడో ఎంత హేళన చేయబడి నాడో తెల్పినాడు (రోమీయులకు 15:3); మరియు ఆయన ప్రభు రాత్రి భోజనమును ఎలా స్థాపించాడో అదే రోజు రాత్రి ఆయన ఎలా ద్రోహిగా శత్రువులకు అప్పగింపబడినాడో (1 కొరింథీయులకు 11:2, 23–25) వ్రాశాడు. ఆయన పిలాతు ముందు హాజరు పరచబడినట్టు వ్రాశాడు (1 తిమోతి 6:13); ఆయన మరణానికి యూదయాలోని యూదులు ఎలా కారకులైనారో (1 థెస్సలొనీకయులకు 2:14, 15); ఆయన ఎలా సమాధిచేయ బడినాడో, తర్వాత మూడవ దినాన మరణంనుండి ఎలా లేచినాడో, పునరుత్థానం తర్వాత ఎంత మందికి ఎలా ప్రత్యక్షమయ్యాడో వివరించాడు (1 కొరింథీయులకు 15:4–8). ఈ విధంగా ఈ వివరాలన్ని తన రచనల్లో ఆయా సందర్భాల్లో వ్యక్తం చేశాడు. అంతేగాని యేసు చరిత్రను తిరగదిప్పి చెప్పాలని పౌలు ప్రయత్నం చేయలేదు. ఈ వివరణనుబట్టి పౌలుకు అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసు, అనేకం వ్రాయగలడని కూడ తెలుసు, కాని అన్నీ వివరాలు అంతగా వ్రాయనవసరంలేదని కూడ అనుకున్నాడు. ఈ వివరాలను కొంతకాలం తర్వాత సువార్తలు దృఢపరచాయి, ఈ వివరాలన్ని అతిశయోక్తులు కావు లేదా వికృతీకరించినవి కావు, అవి సరళంగా వ్రాయబడిందని అర్థమవుతుంది.

యేసు జీవితము యొక్క విశేషాలను మనకు ఎత్తి చూపడమే గాక పౌలు, బహుశ, యేసు యొక్క బోధలన్నిటిని అందించాడు అని చెప్పాలి. యేసు చివరి రాత్రి భోజనం సమయంలో అన్న మాటలను పౌలు మనకు అందించాడు (1 కొరింథీయులకు 11:23–25; మత్తయి 26:26–29 చూడు). అంతేగాక, వివాహ విషయం, విడాకుల విషయం యేసు యొక్క బోధలను కూడ పౌలు ప్రస్తావించినాడు (1 కొరింథీయులకు 7:10, 11; మార్కు 10:2–12 చూడు). పనివాడు జీతమునకు పాత్రుడని యేసు బోధను పౌలు ఎత్తిచూపాడు (1 కొరింథీయులకు 9:14; మత్తయి 10:10 చూడు) మరియు సమస్త ఆహారాలు పవిత్రపరచబడినవే అనే యేసు భావాలను తరుచుగా చెప్పాడు (1 కొరింథీయులకు 10:27; మార్కు 7:18–20 చూడు). సుంకము చెల్లించు విషయంలో యేసు ఏమి చెప్పినాడో దాని మీదే పౌలు కూడ తన బోధను ఆధారం చేసుకున్నాడు (రోమీయులకు 13:7; లూకా 20:25); "రాత్రి వేళ దొంగవచ్చినట్లు" అంటూ యేసు అందించిన రూపక వివరణను ఆధారముచేసుకొంటూ యేసు రాకడను గూర్చి పౌలు మాట్లాడినాడు (1 థెస్సలొనీకయులకు 5:2–5; మత్తయి 24:36–44). నీతి నియమావళికి సంబంధించిన బోధలో యేసు కొండమీద చేసిన ప్రసంగాన్ని పౌలు ప్రతిధ్వనింపజేశాడు (రోమీయులకు 12:9–13:10; 13:10; చూడు మత్తయి 5:43–7:12).

పౌలుకు యేసు గురించి అంత ఎక్కువగా తెలయదు అని చెప్పువారు, పౌలు విషయం

అంతగా తమకు తెలియదని ఒప్పుకోవాలి! పైన పౌలు పత్రికల్లో సూచించిన ప్రతి వాక్య భాగాల గొప్ప ప్రామాణికత, వాస్తవాన్ని ఎవరు వివాదాస్పదంగా భావించలేదు, ప్రశ్నించలేదు. పౌలు కూడ సువార్తల ద్వారా యేసును గురించి మనం ఏమి తెలుసుకున్నామో దానికి తోడు చేసి ఎక్కువ సమాచారాన్ని తన పత్రికల్లో అందించలేదు. అతడు ముందువున్న వివరాలనే స్పష్టంచేశాడు. అతడు క్రైస్తవ లోకంకూడ ఎరిగియున్న మరియు ముందుగానే వివరించబడిన సంగతులను స్పష్టం చేసాడు.

కొన్నిసార్లు ప్రజలు యిలా ప్రశ్నిస్తారు, "పౌలు యేసును గూర్చి ఎలా తెలుసుకోగల్గినాడు?" అతడు ఎప్పుడు కూడ యేసు యొక్క "పన్నెండు" మంది శిష్యులతో ఏనాడు కలసి ప్రయాణం చేయనూ లేదు (యేసు మరియు పౌలు సమకాలికులు కాబట్టి, అలాంటి ముఖాముఖిగా కలుసుకున్నట్టు రుజువులు లేనప్పటికి, అలాంటిది చారిత్రాత్మకంగా అసాధ్యమేమీ కాదు). పౌలు మనకందించే సమాచారం మూడు రకాల అనువైన ఆధారలవల్ల వచ్చినవే. (1) గలతీయులకు 1:18, 19లో చూచినట్లయితే ఎవరైతే యేసును కళ్ళారా చూచినారో ఆ వ్యక్తులతో కొంత పరిచయం పౌలు కలిగియున్నాడు. ముఖ్యంగా పేతురు, యేసు సోదరుడైన యాకోబు. వీరంతా యిలా కలుసుకున్నప్పుడు బహుశ వారి ప్రాముఖ్యమైన సంభాషణ యేసును గూర్చి ఆయన చేసిన కార్యములను గూర్చి. (2) ఈ సువార్తలు వ్రాయక ముందు యేసును గూర్చి, ఆయన బోధలను గూర్చి ఈనోట ఆనోటా ఆయా కథలు ప్రచారంలోవున్నాయి కూడ (అది వాక్కుకు సంబంధించిన ఆచారాలు) ప్రాముఖ్యమైన విషయమేమంటే, కొత్తగా క్రైస్తవునిగా మారిన వ్యక్తులు ఆచారపరంగా అనేక విషయాలు నేర్చుకొని ఉంటారు. దాంట్లో పౌలు కూడ ఒకడు అయ్యుంటాడు అనడంలో అతిశయోక్తి ఏదియు లేదు. (3) పౌలు కూడ ఒక విషయాన్ని వెల్లడి చేస్తున్నాడు. అదేమనగా, తనకు ప్రత్యక్షపర్చబడినదంతా దైవిక విధానంలోనే తనకు వచ్చింది, అంతేకాని మానవ మధ్యవర్తులవల్ల తాను తెలుసుకోలేదని (గలతీయులకు 1:11, 12, 16; 1 కొరింథీయులకు 11:23; 15:3). అంటే అతడు నేర్చుకున్నదంతా ఆ విధంగానే అని కాదు, లేదా యింతకు ముందు పేర్కొన్న రెండు ఆధారాల ద్వారా కూడ సంపూర్తిగా కాదు, యిక్కడ ప్రతిపాదించబడే విషయమేమంటే, అతనికి అందిన సమాచారమంతా సూటిగా దేవునినుండే తనకు లభించినది అని అతడు ఖచ్చితంగా భావించియున్నాడు. యేసును గూర్చి నేర్చుకోడానికి పౌలుకు కావలసినంత అవకాశం లభించింది ఆ సత్యాన్నే లోకానికి చాటినాడు.

మొదటిగా పౌలు ఏదైతే వ్రాసియున్నాడో అది క్రొత్త నిబంధనలోని యేసును గూర్చిన ప్రాముఖ్యమైన సమాచారంగా నిలిచింది, అదేవిధంగా సువార్త రచయితలు యేసును గూర్చి యిచ్చిన వివరణలు కూడ క్రొత్త నిబంధనలో అంతే ప్రాముఖ్యమైనవి. పేతురు, యోహాను, యాకోబులు యేసుతో ప్రత్యక్ష అనుబంధాన్ని కలిగినవారు. లూకా ద్వారా వ్రాయబడిన అపొస్తలుల కార్యములు యేసు ప్రారంభించిన ఉద్యమంలోని తొలి ముప్పది సంవత్సరముల పరిచర్యను వివరిస్తుంది - తన సంఘ పరిచర్యను గూర్చి. (ఇది చారిత్రాత్మకంగా నమోదు చేయదగిన సంఘటన.) ఈ విధంగా ఈ రచనలన్ని ఎంతో ప్రాముఖ్యమైనవైయున్నప్పుడు, అవి నజరేయుడగు యేసు అనే వ్యక్తి జీవించియున్నాడన్న సత్యానికి సాక్ష్యం యిచ్చుచున్నాయి.

## ముగింపు మాట

మనకు ఎలాంటి చారిత్రాత్మక వాస్తవం అందించబడింది: యేసును గూర్చి పొందుపర్చబడిన క్రొత్త నిబంధనలోని నాలుగు సువార్తలు మనకు ప్రాముఖ్యమైన సమాచార మూలాధారాలుగా ఉన్నాయి. ఆ వాస్తవాలను మనం అంగీకరించి నమ్మనట్లయితే మనం యేసును గురించి ఏమియు తెలియనివారిగానే మిగిలిపోతాం. అవన్నీ నమ్మదగినవి, బహుశ అవి వాస్తవాలే, అలా అయితే, మనం యేసును గురించి ఎక్కువ తెలిసినవారిగా ఉంటాం, ఒకవేళ మనకు దాంట్లో యిష్టపడినంత సమాచారం లభించనప్పటికి ఫర్వాలేదు. యింకా యితర ఆధారాలు కూడ అవసరమే గాని, అవన్నీ యేసు ఈ లోకంలో జీవించిన ఆయన చరిత్ర కథను సువార్తల్లోని సంఘటనలను స్పష్టంచేస్తాయి. ఒకవేళ క్రొత్త నిబంధన మిగతాభాగంల్లో యేసును గురించిన సమాచారం పెద్దగా యివ్వబడకపోయినప్పటికి యితర రచయితలు అనగా సువార్తల రచనలకంటె ముందు రచనలు చేసినవారు యేసును గురించి నమ్మినారు, ఆయన గురించి బోధించారు కూడ.

క్రొత్త నిబంధనలో నాల్గు విధాలైన వివరణలు మనకొరకు భద్రపర్చబడినాయి. అలా నమోదు చేయబడిన వివరణలన్నీ మనలను ఎంతో బలవంతపెట్టుచున్నాయి. ఏదో నా మాటనే మీరు ప్రామాణికంగా తీసుకోకండి సుమా! మీరే స్వయంగా సువార్త రచనలను చదవండి.

---

సూచనలు

[1]Graham N. Stanton, *The Gospels and Jesus* (New York: Oxford University Press, 1989), 60-61. [2]యింకా వివరాలు F. F. Bruce, *The New Testament Documents: Are They Reliable?* 6th ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1981) and Paul Barnett, *Is the New Testament Reliable?* rev. ed. (Downers Grove, Ill.: InterVarsity, 2003). [3]బ్రిటీష్ క్రొత్త నిబంధన వేదాంతపండితుడు J. D. G. Dunn యిటీవల కాలంలో యిలా వాదిస్తున్నాడు, యేసును గురించిన సందేశం ఏదో మాటలు వాక్కులు మాత్రమే గాని, వ్రాత పూర్వకంగా నమోదుచేయబడలేదు. తొలిగా యేసును గూర్చిన సమాచారం రాత రూపకములో కాక నోటిమాట ద్వారా అందించబడినది, మరియు యేసును గూర్చి అలా అందించబడిన పారంపర్యం (అని పిలువబడిన) రాత రూపకమైనదానికంటె తక్కువ ఆధారపడదగినదని వాదించారు. యిలా గుర్తించడం వలన సంఘటనలు సంభవించిన మరియు వాటిని వ్రాసిన మధ్య కాలాన్ని పూడ్చుతుంది. నోటి మాట ద్వారా వచ్చిన పారంపర్యముకంటె వ్రాయబడినవి ఆధారపడదగినవి. J. D. G. Dunn, *A New Perspective on Jesus: What the Quest for the Historical Jesus Missed* (Grand Rapids, Mich.: Baker Academic, 2005), 35-56, 79-125. [4]కొంత మంది పండితులు పౌలు రచనలు యాభైలో వ్రాయబడ్డాయ్ అంటారు. [5]సువార్తలు నమ్మదగినవే అనేదానిపై ఎక్కువ వివరాలు Gary R. Havermas, "Why I Believe the New Testament Is Historically Reliable," in N. L. Geisler and P. K. Hoffman, eds., *Why I Am a Christian: Leading Thinkers Explain Why They Believe,* rev. and exp. ed. (Grand Rapids, Mich.: Baker Books, 2006), 161-74లో అందించారు. [6]Josephus, *Antiquities* 18:1.